కథానిక :

# చిదానందులు

—శ్రీ తల్లావజ్ఝల పతంజలి

"ఏమి చేవటీ! కలా, ఇలేనా?

"గిల్లి చూసుకో, ఎందుకైనా మంచిది."

ఇద్దరం నవ్వేశాం.

మిత్రుణ్ణి ఆప్యాయంగా కౌగిలించుకొని తీసుకొచ్చి ఆశీనుణ్ణి చేశాను.

"ఎన్నాళ్లకు? నీకు ఉద్యోగం, దానికి నీవూ అంటుళ్లాఅయిపోయారు? విడాకులు గాని పుచ్చుకున్నా వేమిటి!"

"ఆహా ప్రభుత్వం వారి కార్యాలయంలో గదులు చాలకనో ఏమో అస్మదాదులు ఎక్కువయి పోయినారని దయచెయ్యమన్నారు. ఆ జన సమూహే-నేనూ ఒకణ్ణి."

"హోర్నీ, ఈ డొంక తిరుగుడు మెలత మాటలు ఇంకా వదల్లేదూ?"

"ఎలా ఉంది నూత్న సంసారం? సాగరమా? ఆనందమా? అయినా ఇంకా పున్నామ నరకంనుంచి తప్పించేవాడు లేడుగా. అపుడు కదూ భార్యా రత్నానికి భర్త మీద శ్రద్ధ తగ్గితే-కలిగేది."

"అదేం లేదులే భాయీ, మన సౌందర్య పిపాస వెర్రి తలలు వెయ్యకుండానే, పెద్దలు శుభం అని పించారు."

"అవును కవి కిశోరమా, ఏమైనా నూత్న గీతాలు పలికించావా?"

"నూత్న సంసారం."

గొల్లుమన్న సందడి తగ్గక ముందే-ఇంట్లోకి కాఫీ కోసం కేక పెట్టాను. గంట క్రితం రెండోసారి గళంతడుపుకుని మళ్లీ పానీయం పురమాయించినందుకు.

బుగ్గ మీద వేలేసుకుని.

కించిత్ కోపంతో.

యత్కించిత్ విసురుగా-

శ్రీమతి రంగప్రవేశం చేయబోయే-

గుమ్మం దగ్గిరే-శిల్ప మూర్తిలా ఉండిపోయింది.

ఆగు మరీ-ఈశాస్త్రీ నా బాల్య, యౌవన మిత్రుడు. మా రంగయ్య మాసారి బడినుంచీ, విశ్వ విద్యాలయం వరకూ సహపాఠులం.

గుమ్మం దగ్గిరి శిల్పమూర్తి మీన నయనాలు బెదిరించాయి అందంగా, క్షణికమైన కోపంతో దాంతో మనసులో నవ్వుకుని, "ఏమోయి పల్లెటూరి లేగడి పెరుగు బాగా పడినట్టుంది. మరి ఈ జన్మకిక వివాహప్రాప్తి."

"ఇంట్లో గొడవగానే ఉంది. అది పడలేకే."

"త్వమేవశరణం మమ అన్నావు. అవునా?"

ఇద్దరం నవ్వుతూ పేలుతూ కబుర్లు చెప్పకుని, అతగాడి చేత స్నానం చేయించి, చలవ మడతలు విప్పి, వాటి మీద కనబడని ధూళికకలాన్ని కొన గోటితో స్వస్తి చెపుతూ, బయట పడ్డాము.

ధారాళంగా భోజనం చేసి.

తాంబూల పాణులమై.

విశ్రాంతిగా కూచున్న తరువాత.

అవును గాని మిత్రమా, ఈ మధ్య చూశాను. మీ ఊళ్లో ఎవరికో జ్ఞాన బోధ కలిగి యోగి అయాడుకదూ? గుళ్లూ గోపురాలూ, మళ్లూ మాన్యాలూ వగైరా కుప్పలుగా వచ్చి పడ్డాయట. సంగతేమిటి?

నోట్లో ఉన్న తాంబూల కబళంను బొజ్జలోకి పంపి ".అవునవును" జారవిడిచాడు ఆ మూడు పలుకులూ.

"మరి మీ గ్రామీణులందరికీ మోక్ష యోగం ఉందన్న మాట. "ధర్మ సంస్థాపనార్థాయ భవత్ గ్రామే సంభవామి యుగే యుగే', అన్నడా."

"మీకు మోక్ష ప్రదాతగాబోయే. తనకు మోక్షం కలిగించుకున్నాడు"

"వివరించుసద?"

"స్వామి వారు మరో నవమాసాలు. ప్రభుత్వ వైద్యాలయంలోనే సమాధిగతులై ఉంటారు."

"ఏం ప్రాణాయామం గాని బెడిసి గొట్టిందా?"

"అబ్బే. మా పురవాసులే, ఆయనికి బలవంతంగా మోక్షం ప్రసాదించారు."

"అంటే?"

"అనగనగా దగ్గర్నించీ చెప్తా వినుమరి."

మరో తాంబూలపు చిలుక వేసుకుని, అంగుళి కంటిన సున్నపు శేషమును, దులిపి వేసుకుంటూ, జాగరూకుడనై వినడానికి_సిద్ధం సుమతీ.

* * *

ఊళ్లో పాపం పెరిగిపోయి నట్టు, అనుకునే కొండ గూడానూ. అటు ఊరు పాప పంకిలమైనపుడు (కనీసం అయిందని అనుకున్నపుడు) భజన, భక్తులూ, ఇత్యాదులు ఎలా ఒన గూరతాయి? చాందసపు కరణం నోరు నొక్కుకున్నాడు. వర్షాలు జిర్ర బిగిసాయి. పొడిగాలులు నాసికాపుటాల్లో తేమసైతం ఆరగొట్టాయి. మరి పాప ఫలం కాకేమి."

"అప్పుడే ధర్మ సంస్థాప నార్థయ-"

ఒక శుభోదయాన, గ్రామాన్ని అనుకుని ఉన్న చిట్టడవిలోని, గోపాల నార్థం వెళ్లిన కుర్ర కుంకలు, అంచిలమీద గుండెదడ పెట్టగా, వాయు సమాన వేగంతో, కరణం గారింటి ముందు వాలారు.

"భాభూ, ఇంకేముంది మీరాజా."

ఈ కాలంలో అలాగు జ్ఞానం కలగడం, సమాధిగతుడవడం కేవలం ఆ ఊరి భాగదేయ మన్నారు. ఊరి-సాయంత్రం మేఘములు గ్రామం పై గొడుగులు పట్టి ధారావాహికంగా వర్షం కురిసింది.

రాత్రల్లా కరణంగారికి ప్రాణంలో ప్రాణం లేదు, అంతా జ్ఞానయోగి మీదే ఉంది. తెరిపివ్వగానే ఉదయాన యావన్మందీ ఆ యోగి బాలుని దర్శనార్థం తయారు. మడమలోతు పంకంలో అచలనంగా ఆశీనుడై ఉన్నాడా బాల మౌని మరి.

అందరికీ ఆ క్షణంలో నిజంగానే వాడికి శ్రీమన్నారాయణమూర్తి సాక్షాత్కారం కలిగిం దనిపించింది. తార్కాణంగా అంత కుంభ వృష్టిలోనూ అలా నిశ్చింతగా సమాధిగతుడై ఉండడమే.

అతగాడికి స్పృహ లేదు. తత్కారణంగా నిశ్శబ్దంగా అందరూ యధోచితంగా ఫల పుష్ప తోయాదులు పాదాల దగ్గర సమర్పించి నిష్క్రమించారు— సమాధినుంచి బహిః ప్రపంచంలోకి కన్ను తెరిచిన తరువాత ఏమి చెయ్యాలే అని ఒక గట్టి ప్రశ్న వచ్చిందబ్బాయ్. వారి పేరున ఒక దేవాలయ నిర్మాణం జరగడం అమోఘంగా ఉంటుందన్నారు. అక్కడే ఒక పర్ణకుటి నిర్మిస్తే వ్యయం కురచ అయి— ఉచితంగా ఉండనోపు అన్నారు శ్రేష్ఠిగారు. ఎటూ తేలక— తాత్కాలికంగా ఏమీ కాలేదు,

"నమ్మాూ నమ్మకపోవోయి— నిండా నెల తరవాత ఓ ఉదయం ఆ బాలయోగి కళ్ళు తెరిచారు".

విరగబడింది ప్రజ!

అన్ని రోజుల కఠినోపవాసమైనా తగ్గిందా మరి ఆ ముఖ మండలంలో దీప్తి. కాగా పోగా స్వచ్ఛమైన రాగి రంగు బంగారు ఛాయలోకి మీరడం కనబడుతూనే ఉంది.

వెయ్యి నారికేళం పగిలింది.

మణుగు కుంకం దొర్లింది.

ఓహో- ఏమి వైభవం- కానీ- ఆ బాలమూర్తి అన్నిటినీ మంద హాసంతో, తిలకించే, చేయెత్తి ఆశీర్వచనం చేసి, తూష్ణీం భావమే-

రోజులు గడిచాయి.

ఝటితి ఒక అందమైన పర్ణకుటీ నిర్మాణం జరిగి, అందులో యోగులను పెట్ట దలచారు- అల్లాగ్గే జరిగింది.

"అబ్బాయ్"

ప్రాభాత స్నానానంతరం ఒక ఫలం- రాత్రివేళ ఉగ్గు పాత్రెడు గోక్షీరం. అయినా- ఆయన ముఖము- ఓహో- ఏమి కళా!

చుట్టు ప్రక్కల ప్రజ సవారి బండ్లు ఆశ్రమ వాటిలో. అచిర కాలంలో నిలిచాయీ అంటే అచ్చెరువా మరి. కరణంవారైనా, స్వామి వారి శాంతిభంగం కాకుండగనే, దర్శనార్థం- ఒక రోజంటూ నిర్ణయించారు.

ఇకను...

స్వామివారు చిదానందులుగా పరకాయ ప్రవేశం.

వారమునకు ఒక్కరోజు దర్శనం-

దినమూ కరణం వెళ్ళి పాదసేవా-

తదనంతరం.

యోగక్షేమ యధోచిత విచారణ.

రత్నం నాయుడిగారి పత్ని త్రిదశ వర్షాలమీద ఎనిమిది వర్షాలకు, సుదీర్ఘ కాలం తరువాత, చిదానందుల మంత్రపూత జల ప్రభావ వశాన గర్భం దాల్చింది.

"చిదానందు లదృష్ట వంతులే సుమీ"

"హ హ హ"

నాయుడుగారు, చిదానందుల పవిత్రనామం పేరిటా, కించిత్ దేవాలయ నిర్మాణం కానివ్వక తప్ప దన్నారు.

పునాదులు తల లెత్తాయి-

మంత్రి సత్తములు వచ్చారు.

దిన పత్రికలలో వార్తలు పడ్డాయి.

దర్శనార్థం వచ్చిన ప్రజా సమూహంతో ఊరు నిండిపోయింది. వెంటనే ప్రభుత్వం బొక్కసం నుంచీ మంజూరయిన దనిపించి, విశ్రాంతి భవనం నిర్మించారు.

"రెండో మెట్టు"

తరువాతనూ- చిదానందుల్ని ఒంటరిగా అటవీ మధ్యంలో ఉంచడం భావ్యం కాదని యెంచి ఊళ్ళో, వారికి తెలియకుండా ఒక భవనం అత్యాధునిక సదుపాయాలతో కట్టారు సోఫాలూ, పంకాలూ, విద్యుద్దీపాలూ, భృత్యులూ వగైరా. చిదానందులు ఆరంభంలో నిరాకరించినా తరువాత ప్రజల ప్రార్థనలవల్ల నూత్న భవనానికి వెలుగులా ప్రవేశించారు.

శ్రేష్ఠిగారు పట్టు కాషాయాంబరాలు తెప్పించారు— ప్రజల దర్శనంతో ఆయనకు కించిత్ ధ్యాన భంగం వాటిల్లిందని చెప్పక తప్పదు.

వెలుగున్నంత వరకూ

పంకా కింద,

పట్టు పరుపు మీద భగవద్ధ్యానం.

"What a Pity"

రాత్రి రెండు పరుపుల పాన్పుపై సుఖసుప్తి.

"ఏం చెప్ప నోయి బాబా—"

కరణంగారు చిదానందుల ఆరోగ్యం కోసం, బలవంతంమీద, ఒక పూట మృష్టాన్న భోజనం సమకూర్చారు.

"మూడవ మెట్టు"

"ఏది ?

వారి పాదాలను నేలమీద మోప నివ్వలే దనుకో. ఎప్పుడైనా దిగ టానికి పట్టుదిండ్లు పరచి, మోటారులో...... మొదట వారు ధ్యానం చేసు కోవాలని కోరినా, ప్రజల మోక్షప్రదానార్థం, వారి దర్శనకాలం పెంచారు.

"కాలం దోవ దానిదీ, పరుగెత్తి పోయిందయ్యా-"

రోజూ పెద్దలందరూ ఘంటకాలం, వారితో పిచ్చాపాటీ మొదలయింది. ప్రభుత్వ యంత్రాంగం, లంచాలూ, వ్యభిచారచట్టం, వినోదాలపై అంతులు- అదిగాగల బహు విషయైక విమర్శలూ చర్చలూ. గ్రామంలోకి వచ్చిన నాటక సమాజంవారి నాటకాల తర్వాత, చిదానందులు ఘనంగా మహాసభలో, అశేష ప్రేక్షక జన సమూహం మధ్యలో సమ్మానింప బడ్డారోయీ.

"గమనించు బాబా,- చిదానందులు నిత్యం, కరణంగారితో, ఇతర యువకులతో లోక విషయైక చర్చ దీర్ఘమైపోయింది. యువకులు, సినీమాలూ, వాటిలో నాయికలూ, సౌందర్యం- ఏమని చెప్పుదు గురునాధా-"

ఇలా ఉండగానే-

గ్రామంమీద ఓ చలి పిడుగు పడింది!

చిదానందులు ఆస్పత్రిలో చేర్చబడ్డారు!

సుస్తీ చేసిందని కొందరు వెళ్ళి చూచారు కానీ వారు మన స్పృహలో లేరు. జటా జూటములతో ఉన్న తలంతా వైద్యుల కట్లు.

విషయ సేకరణానంతరం-

ఆ రోజు కొత్తగా వచ్చిన టూరింగు సినీమాలో, రెండవ ఆటలో, విశ్రాంతి సమయంలో, ఒక యువకుడు పక్కవాణ్ణి సమిధ అడిగాడు- "ఇక్కడ ఆగు"- హఠాత్తుగా కలకలం రేగింది. హాలుజనం చుట్టూ రాచేరారు. అధమ తరగతి ఇలాకా ఉద్రేక ప్రజ "యీాడి కింత డబ్బా పోసి కొంపలు యేస్తే సినివా కాడికి యేసుకొచ్చినాడా? కానీంద్రా..."

"శాంతం పాపం"

"జరిగిన సంగతదీ"

లలాటంమీద కమ్మిన చిరు చెమటను అద్దుకుని "అసలు మూఢులు మావాళ్లేనోయి హాయిగా ఉన్న ప్రాణిని ఐహిక సుఖాలమధ్య కీడ్చి. వాటిని చవిచూపించీ చూపించకా వదలివేస్తే, 'వారికి' సంపూర్ణానుభూతి కావాలని కోరిక కలగడం ఆయన అపరాధం కించిత్తూ కాదనుకో."

* * *

''పక్కలు డొడ్లో వేశాను''

స్పష్టగా ఆహ్వానం అందింది.

దొడ్లోకి వెళ్ళాము. హాయిగా స్వచ్ఛ కౌముదిలో ఇద్దరమూ పాల నురుగులాటి పరుపులమీద పవళింపు సేవ

కానీ- నాకో!

ఏక శయనం!

## గ్రంథ స్వీకారం

**నదీనదాలు** — శ్రీ బి. నాదమునిరాజు

స్వప్నశీతాంచలము — శ్రీ రాచమల్లు భైరవకొండారెడ్డి

**హామ్లెట్** — షేక్స్పియర్
అను: శ్రీ దుర్భా రామమూర్తి

చైనా నమ్మకద్రోహం — భారత ప్రభుత్వ ప్రచురణ